ChimataMusic.com

# ఎవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

**చిత్రం: యువరాజు (1982)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: దాసరి నారాయణ రావు**

**సంగీతం: చక్రవర్తి**

---

పల్లవి:

ఎవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

నాకెవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

కార్తీక పున్నమి తొలి పొద్దులో..

కృష్ణ గోదారి నడిబొడ్డులో..

ఒక యువరాజు పుట్టాడనీ..

ఒక యువరాజు పుట్టాడనీ..

వాడే.. వాడే.. నా రాజు అవుతాడనీ!!

ఆ అ ఆ..

ఎవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

నాకెవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

వైశాఖ పున్నమి తొలి పొద్దులో..

కృష్ణ కావేరి నడిబొడ్డులో..

ఒక యువరాణి పుడుతుందనీ..

ఒక యువరాణి పుడుతుందనీ..

ఆమే.. ఆమే.. నా రాణి అవుతుందనీ!!

ఎవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

నాకెవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

## చరణం 1:

కనులు నిండుగుంటాయనీ..

కామాక్షి కాదనీ.. కంచిలో లేదని!!

ప్రణయానికి రారాజనీ..

దేవేంద్రుడు కాదని.. స్వర్గంలో లేడని!!

కనుముక్కు తీరు చూసేటి జోరు..

కనుముక్కు తీరు చూసేటి జోరు!!

ఎవరికీ.. ఇంకెవరికీ లేదని..లేనే లేదనీ..

ఆమే.. ఆమే.. నా రాణి అవుతుందనీ!!

ఆ అ ఆ..

ఎవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

నాకెవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

**చరణం 2:**

సిరులున్న చిన్నోడనీ..

శ్రీనివాసు కాడనీ.. తిరుపతిలో లేడనీ!!

చిన్ని ముక్కు చిలకమ్మనీ.. చిత్రాంగి కాదని..

చిత్రాలు లేవని!!

చిరునవ్వు నోరు.. చిందాడే తీరు..

చిరునవ్వు నోరు.. చిందాడే తీరు..

ఎవరికీ.. ఇంకెవరికీ లేదని..లేనే లేదనీ

వాడే.. వాడే.. నా రాజు అవుతాడనీ!!

ఆ అ ఆ..

ఎవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

నాకెవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

వైశాఖ పున్నమి తొలి పొద్దులో..

కృష్ణ గోదారి నడిబొడ్డులో..

ఒక యువరాణి పుడుతుందనీ..

ఒక యువరాజు పుట్టాడనీ..

ఆమే.. ఆమే.. నా రాణి అవుతుందనీ!!

ఆ అ ఆ..

ఎవ్వరో చెప్పారు చిన్నప్పుడు..

నాకెవ్వరో చెప్పారు చిన్నప్పుడు!!